# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

మంగళవారం | 9 జనవరి 2024 | పేజీలు 8


## టీటీడీ ఆలయాల సమాచారంతో వెబ్‌సైట్ ప్రారంభం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి ఇతర ప్రాంతాల్లోనీ టీటీడీ స్థానికాలయాలు, అనుబంధ ఆలయాలకు విస్తృత ప్రాచుర్యం కల్పించేదిశగా అన్ని వివరాలతో ఆధునీకరించిన వెబ్‌సైట్‌ను మహతి ఆడిటోరియంలో సోమవారం టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ప్రారంభించారు. టీటీడీలో 60కి పైగా ఉన్న స్థానికాలయాలు, అనుబంధ ఆలయాలకు సంబంధించిన స్థలపురాణం, ఆర్జితసేవలు, దర్శన వేళలు, రవాణా వివరాలు, ఇతర సౌకర్యాలను పొందుపరిచారు. ఆలయ విశిష్టతపై ఫొటోలు, వీడియోలను అందుబాటులో ఉంచారు. జియో సంస్థ సహకారంతో టీటీడీ ఐటీ విభాగం ఈ వెబ్‌సైట్ ను ఆధునికరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిషోర్, డిఎల్వో వీరాజు, సిఈ నాగేశ్వరరావు, ఐటి జనరల్ మేనేజర్ ఎల్ఎం.సందీప్ పాల్గొన్నారు.

ఉద్యోగులందరికీ పట్టాలు ఇచ్చిన

## ఘనత టీటీడీదే

- ఇది నా చేతులమీదుగా జరగడం పూర్వజన్మ సుకృతం

- రిటైర్డ్ ఉద్యోగుల ఇంటిస్థలాల కల కూడా నెరవేరుస్తాం : టీటీడీ ఛైర్మన్ భూమన







**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** దేశంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికీ లేనివిధంగా అతి తక్కువ ధరకు ఉద్యోగులందరికీ ఇళ్లపట్టాలు ఇచ్చిన ఘనత టీటీడీకే దక్కుతుందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి తెలియజేశారు. ఉద్యోగులకు తన చేతులమీదుగా ఇంటిపట్టాల పంపిణీ జరగడం పూర్వజన్మ సుకృతమన్నారు. టీటీడీ ఉద్యోగులకు రెండో విడత ఇంటి పట్టాల పంపిణీ పండుగ కార్యక్రమం సోమవారం మహతి ఆడిటోరియంలో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు ఇంటి స్థలాల పంపిణీ పై కొంతమంది విమర్శలు చేశారని, ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగులకు ఉచితంగా ఇంటి స్థలాలు మంజూరు చేసినట్లు చెబితే తాము కూడా ఉచితంగా ఉద్యోగులకు ఇంటి స్థలాలు

మిగతా 2 లో

పులివర్తి నాని ఆమరణ నిరాహార దీక్షను

## భగ్నం చేసిన పోలీసులు

- పోలీసుల వైఖరిని ఖండించిన జిల్లా పార్టీ నాయకులు



చిత్తూరు టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటు పరిధిలోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఓటర్ల జాబితాలోని దొంగ ఓట్లు తొలగించలేదని శాంతియుతంగా ఆర్డిఓ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే పోలీసులు, వైసీపీ నాయకులు భగ్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చిత్తూరు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో తిరుపతి ఎంపీ బయాలజీలో దొంగ ఓటును తయారుచేసి ఇతర ప్రాంతాల నుండి యాత్రికుల పేరుతో తిరుపతి ప్రాంతానికి రప్పించి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఎన్నికల నియమా వాళ్ళకి వ్యతిరేకంగా వైసిపి పార్టీ వారు దొంగ ఓట్లు పోల్ చేపిచ్చి ఎన్నికల్లో గెలవడం జరిగిందన్నారు. అటు తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికలలో కనీసం ఏడవ తరగతి కూడా చదవని వ్యక్తులకు పట్టబదులుగా చదివినారని ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కారన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్లో తప్పులు తడకలు లేని జాబితా తయారు చేయాలని ఆదేశాలు జారీ చేస్తే ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వం ఈ ప్రభుత్వంలోని అధికారులు కేంద్ర ఎన్నికల ఆదేశాలను ధిక్కరించి గడిచిన మూడు నెలల్లో ఓటరు జాబితాలో వెరిఫికేషన్ ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మరియు జిల్లా వ్యాప్తంగా ఆధారాలతో సహా దొంగ ఓట్ల పైన బినామీ ఓటర్ల పైన చనిపోయిన ఓటర్లను తొలగించాలని ఎన్నికల అధికారులకు నివేదికలు ఇచ్చినా కూడా కనీస చర్యలు లేవు మరలా యధా ప్రకారం ముసాయిదా

మిగతా 2 లో

### అంగన్వాడీ కార్మికుల సమ్మెకు సిపిఐ అండ

- ప్రభుత్వానికి జగన్ కు చివాట్లు

- అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర బంద్ కు సిద్ధం



7 లో..

ఘనంగా ముందస్తు

### సంక్రాంతి సంబరాలు



వివరాలు 7లో

స్పందన సమస్యలను

## సత్వరమే పరిష్కరించండి

- జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

వివరాలు 2లో

నారాయణ స్వామికి టికెట్ ఇస్తే ...

## జీడి నెల్లూరులో ఓటమి తప్పదు.. !

- జగన్మోహన్ రెడ్డి ముద్దు... నారాయణస్వామి వద్దే వద్దు
- డిప్యూటీ సీఎం నారాయణ స్వామి పై అసమ్మతి సెగను జీడీనెల్లూరు నియోజకవర్గ వైసిపి ముఖ్య నేతలు
- పులిగుండు వద్ద రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేంద్ర రెడ్డి అనుచరులు ఆత్మీయ సమావేశం

**పెనుమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి కి గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని

మిగతా 2 లో





శ్రీకాళహస్తి, తొట్టంబేడులో

## వైఎస్సార్ పెన్షన్లు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ కార్యాలయంలో శ్రీకాళహస్తి పట్టణం తొట్టంబేడు మండలం కు సంబంధించి వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం నిర్వహించి జగనన్న పెంచిన 3000 పెన్షన్ను అలాగే కొత్తగా వచ్చిన పెన్షన్లను లబ్ధిదారులకు శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు, అనంతరం లబ్ధిదారులు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బియ్యపు పవిత్ర రెడ్డితో కలిసి జగనన్న కటౌట్ కు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా అందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు నాడు ప్రజ



సంకల్పయాత్రలో ఆంధ్ర రాష్ట్రలో అవ్వతాతలు పడుతున్న కష్టాలను చూసి మీ అందరికీ కోసం దశలు వారీగా పెన్షన్‌ను రూ.3 వేలు చేస్తామని

మిగతా 2 లో

సూర్య

పూతలపట్టు, ఐరాల, బంగారుపాళ్యం, తవణంపల్లి, యాదమర్రి

మంగళవారం
9 జనవరి 2024

# పులివర్తి నాని ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసిన పోలీసులు

జాబితాలో బినామీ ఓటర్లు ప్రచురించారు దీనిపైన న్యాయం చేయాలని ఈరోజు తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట పులివర్తి నాని శాంతియుతంగా ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటే ఆ దీక్షను భగ్నం చేసి పోలీసులు దౌర్జన్యం చేసి బలవంతంగా మా నాయకుడు పులివర్తి నానిని అక్కడి నుంచి తరలించాలని పోలీస్ బలగాన్ని ఉపయోగించినా సందర్భంలో విధి లేని పరిస్థితుల్లో నా దీక్షను భగ్నం చేస్తే నేను పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని ఆయన చెపితే పోలీసులు బలవంతంగా పెట్రోల్ క్యాన్ లాక్కొనే ప్రయత్నంలో పెట్రోల్ పులివర్తి నాని ముఖం పైన కల్లలో పడడం వల్ల కంటికి గాయాలైందన్నారు. అటు తర్వాత బలవంతంగా హాస్పిటల్లో జాయిన్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మీకు సూటిగా ప్రశ్నిస్తున్నాం మీరు మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకాల వలన బటన్ నొక్కి కార్యక్రమాల వలన ప్రజలకు మేలు జరిగినట్లయితే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు ఎవరు ప్రచారం చేయకండి మిమ్మల్ని గెలిపిస్తారు కదా మీకెందుకు భయం... ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. మీరు ఓడిపోతారని భయంతో ఇటు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు పైన తప్పుడు కేసులు పెట్టి బెదిరించడం ప్రజలను సంక్షేమ పథకాలు తొలగిస్తామని బెదిరించడం పిరికిపంద చర్య ఇలాంటి చర్యలు మానుకోవాలని హెచ్చరిస్తూ మీ అధికారం కేవలం వంద రోజులు మాత్రమేనని గుర్తుపెట్టుకోండి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని వైసిపి ప్రజా ప్రజలను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజు, రాష్ట్ర బీసీల అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, చిత్తూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు త్యాగరాజు, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షులు ప్రభు తేజ, పూతలపట్టు బిసి సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, నాయకులు గజేంద్ర పాల్గొన్నారు.

# ఉద్యోగులందరికీ పట్టాలు ఇచ్చిన ఘనత టీటీడీదే

ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉద్యోగులకు మేలు చేయాలనే ఏకైక లక్ష్యంతో నిస్వార్థంగా చేస్తున్న ఈ కార్యక్రమంపై కొంతమంది వ్యక్తులు, కొన్ని మీడియా సంస్థలు ఆరోపణలకు దిగడం మంచిది కాదన్నారు. ఉద్యోగులకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. 17 సంవత్సరాల క్రితం తాను టీటీడీ ఛైర్మన్ గా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డిని కలిసి ఉద్యోగుల ఇళ్ల స్థలాల విషయమై చర్చించినట్లు చెప్పారు. తన ఒత్తిడి వల్లే ఉద్యోగులకు ఇంటిస్థలాలు మంజూరు చేసినట్టు 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి ఇదే వేదిక మీద తెలియజేశారని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు ఇప్పించే విషయం గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాను సంప్రదించినప్పుడు ఆయన ఉద్యోగులందరికీ ఉచితంగా ఇంటి స్థలాలు ఇద్దామని చెప్పారన్నారు. అయితే చట్ట ప్రకారం ఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగానే నామమాత్రపు ధరతో ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులందరికీ కూడా ఇంటి పట్టాలు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. ఈ కార్యక్రమాన్ని సాకారం చేయడంలో ఈఓ ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, కార్యనిర్వాహకవర్గం తనకు చేదోడు వాదోడుగా ఉండి ముందుకు నడిపించారని ఛైర్మన్ అభినందించారు. మూడో విడతగా రిటైర్డ్ ఉద్యోగులు, మిగిలిన ఉద్యోగులందరికీ ఇంటిస్థలాలు ఇవ్వడం కోసం ఏర్పేడు మండలం పాగాలి వద్ద 350 ఎకరాల భూమి టీటీడీకి ఇవ్వడంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి కృషి కూడా అభినందనీయమన్నారు. ఇందుకోసం ధర్మకర్తల మండలి సమావేశంలో 87 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయించడంలో ఈవో ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. తాను పేరు కోసం కాకుండా బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నానన్నారు. తాను రాజకీయాల్లో ఉండడం వల్లే ఎమ్మెల్యేగా, ఛైర్మన్ గా అయ్యానని, ఈ పదవులు రావడం వల్లే పేదల కోసం, ఉద్యోగుల కోసం తాను నిస్వార్థంగా పనిచేయగలుగుతున్నానని ఆయన చెప్పారు. టీటీడీ ఈవో

## మొదటి పేజీ తరువాయి

ఏవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ ఇళ్ల స్థలాలకు సంబంధించి ఉద్యోగులు ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ భూమి అని, టీటీడీ సొమ్ము చెల్లించి కొనుగోలు చేసి ఉద్యోగులకు అందిస్తోందని, కోర్టు కేసులు ఉండవని స్పష్టం చేశారు. ఏర్పేడు వద్ద ఈ నెలాఖరు లోపు 450 ఎకరాలను ప్రభుత్వం నుండి స్వాధీనం చేసుకుని మూడో విడతలో రిటైర్డ్ ఉద్యోగులకు, ఉద్యోగులకు అందిస్తామన్నారు. శ్రీవారికి భక్తులంటే ఎంతో ప్రేమని, వారికి ఉద్యోగులు మరింత అంకితభావంతో సేవలందించాలని ఈవో కోరారు. భక్తులకు ఎంత మెరుగ్గా సేవలందిస్తే అంతగా భగవంతుని ఆశీర్వాదం లభిస్తుందన్నారు. జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగా ఇన్ని వేల మంది ఉద్యోగులకు ఇంటిస్థలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి, ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డికి దక్కుతుందన్నారు. ఉద్యోగులకు మేలు చేయాలనే ఉద్దేశంతో పాలకమండలి అధ్యక్షులు కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో అధికార యంత్రాంగం పని చేస్తోందన్నారు. త్వరలోనే 4 వేల మందికి పైగా ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇంటిస్థలాలు అందజేస్తామని చెప్పారు. అనంతరం ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి చేతులమీదుగా ఉద్యోగులకు ఇంటిస్థలం పత్రాలను పంపిణీ చేశారు. మొత్తం 1703 మందికి రెండో విడతలో ఇంటిస్థలాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేఈవో సదా భార్గవి, సివిఎస్ఓ నరసింహ కిషోర్, డిఎల్వో వీర్రాజు, సిఈ నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

**జీవితాంతం గుర్తుంచుకుంటాం :** ఉద్యోగులు తమ జీవితకాల కలను నిజం చేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి, ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డిని తాము జీవితకాలం గుర్తుంచుకుంటామని పలువురు ఉద్యోగులు చెప్పారు.

### నారాయణ స్వామికి టికెట్ ఇస్తే ...

# జీడి నెల్లూరులో ఓటమి తప్పదు.. !

నారాయణస్వామి వ్యతిరేకవర్గం ఏకధాటిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వినిపించాలంటూ జగన్మోహన్ రెడ్డి ముద్దు.... గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి నారాయణస్వామి వద్దే వద్దు అంటూ నినాదాలు చేశారు.గంగాధరనెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలంలోని పర్యాటక కేంద్రమైన పులిగుండు వద్ద సోమవారం చిత్తూరు మాజీ ఎంపీ, రాష్ట్ర ఎన్నారై ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి అనుచరులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామికి ఈ సారి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వద్దు అంటూ పెద్ద ఎత్తున నిరసనలు, నినాదాలు చేపట్టారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజక వర్గం పరిశీలకు మహాసముద్రం దయాసాగరరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మాట్లాడుతూ జగనన్న 175 సీట్లు గెలవాలనే లక్ష్యంగా ఉన్నారని చెప్పారు. అయితే జీడీ నెల్లూరు నియోజకవర్గంలో నారాయణ స్వామికి టికెట్ ఇచ్చినట్లయితే కచ్చితంగా ఓడిపోతారన్నారు. నారాయణస్వామికి కాకుండా మరి ఎవరికి అయినా ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చినట్లయితే అఖండ మెజారిటీతో వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించుకుంటామని తెలిపారు. నారాయణస్వామి ఏ ఒక్క రోజు కూడా కార్యకర్తల కష్టాలను తీర్చ లేదన్నారు. కష్టాలు ఉన్నాయని తన దగ్గరికి వెళితే నీది జ్ఞానేంద్ర రెడ్డి గ్రూపు ఆ గ్రూపు అంటూ విడ దీసి నీచంగా మాట్లాడుతారని తెలిపారు. గంగాధరనెల్లూరు నియోజక వర్గంలోని ఆరు మండలాలలో గ్రూపు రాజకీయాలు చేస్తూ తల్లి బిడ్డలను కూడా విడదీస్తారని చెప్పారు. ఇదే విషయమై నియోజకవర్గ ముఖ్య నేతలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిలకు చెప్పిన ఫలితం లేకపోయిందన్నారు. అందుకే ఈ విషయం అధిష్టానం దగ్గరికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. తాము వైఎస్ఆర్సిపి పార్టీకి వ్యతిరేకం కాదని నారాయణస్వామి గ్రూపు రాజకీయాలకు మాత్రమే వ్యతిరేకమని తెలిపారు. నారాయణ స్వామికి కాకుండా మరెవరికైన ఎమ్మెల్యే టికెట్ ఇస్తే అఖండ మెజార్టీతో గెలిపించి జగనన్నకి కానుకగా ఇస్తామని తెలిపారు. అనంతరంవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 175 నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ఎంతో కృషి చేస్తుంటే డిప్యూటీ సీఎం నారాయణస్వామి గ్రామాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య, మండలాల మధ్య చిచ్చు పెడుతూ పార్టీ ఆశయాలు తుంగలో తొక్కుతున్నారన్నారు. ఆయనకు టికెట్ ఇస్తే ఓడిపోవడం ఖాయం అన్నారు. చిత్తూరు ఎంపీ గెలవాలంటే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వచ్చే మెజార్టీ ఏ ఆధారం అన్నారు. డిప్యూటీ సీఎంకు టికెట్ ఇస్తే జీడి నెల్లూరు ఓడడంతో పాటు చిత్తూరు ఎంపీ స్థానం కూడా కోల్పోతామన్నారు. తక్షణమే పార్టీ అధిష్టానం గుర్తించి నారాయణ స్వామికి కాకుండా కొత్త వారికి అవకాశం కల్పించాలన్నారు. అదేవిధంగా

రాష్ట్ర మొదలి యార్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ గంగాధరనెల్లూరు మండలంలో గత సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి వారు పోటీకి దూరంగా ఉన్నా డిప్యూటీ సీఎం నారాయణస్వామి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వైసీపీ నుంచే పోటీ పెట్టించారన్నారు. ఆయన నిలబెట్టిన సర్పంచ్ అభ్యర్థులు ఒక్క చోట గెలవలేకపోయారని చెప్పారు. ఆయనకు వ్యతిరేకంగా గెలిచిన సర్పంచులపై తప్పుడు కేసులు పెట్టి వేధించడం జరిగిందన్నారు. ఇటువంటి నారాయణస్వామికి మళ్ళీ ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చినట్లయితే కచ్చితంగా ఓడిస్తామని తెలిపారు. ఈ విషయం జగనన్న దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ ఆత్మీయ సమావేశం పెట్టామన్నారు. అధిష్టానం పునరాలోచించి జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ మరి ఎవరికైనా కేటాయించాలని కోరారు. ఈ కార్య క్రమంకు పెనుమూరు, గంగాధర నెల్లూరు, పాలసముద్రం, శ్రీరంగ రాజపురం, కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు ఎంపీపీ మహాసముద్రం హేమలత రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ ప్రకాష్ రాజు, కార్వేటినగరం ధనంజయ రెడ్డి, పెనుమూరు జడ్పిటిసి సభ్యులు దొరస్వామి యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు గోవిందరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి చక్రవర్తి నాయుడు, వైస్ ఎంపీపీలు కోదండన్, జ్యోతి, ఎంపీటీసీలు శివలింగం, సుభాషిని, పలని, వాణిశ్రీ, కుసుమకుమారి, సర్పంచులు దూది వెంకటేష్, కోదండరామిరెడ్డి, బాలాజీ, మమత, రామ చంద్రయ్య, మాజీ సర్పంచులు సిహెచ్ రామకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మునిరత్నం, నియోజకవర్గ మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గంధం ముని, బాలాజీ, వీరభద్రయ్య, త్యాగరాజులు, కలవగుంట అనిల్ కుమార్ రెడ్డి, సుధాకర రెడ్డి, వాసు దేవరెడ్డి, ఎలుంగుండ్లపల్లె సుధాకరరెడ్డి పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి, తొట్టంబేడులో వైఎస్సార్ పెన్షన్లు పంపిణీ

ఎన్నికలు మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారు జగనన్న.అందులో భాగంగానే సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రోజే రూ.2,250కు పెంచుతూ తొలి సంతకం చేసినట్లు గుర్తుచేశారు.అహ్ తర్వాత రూ.2,500, 2,750 అలాగే నేడు రూ.3,000కు పెంచామని తెలిపారు. నాడు పెన్షన్ తీసుకోవాలంటే లబ్ధిదారుడు మరణిస్తేనే కొత్త పెన్షన్ మంజూరు అయ్యేది కానీ నేడు అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడి గడపకు నేరుగా పెన్షన్ అందిస్తున్నారు మన జగనన్న. లంచాలు లేవు, జన్మభూమి కమిటీలు లేవు, రాజకీయ కక్ష సాధింపు లేదు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడమే జగన్ అన్న ధ్యేయం.జగనన్న పేద ప్రజలకు మంచి చేస్తుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని అడ్డంకులు సృష్టిస్తూ సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారు. శ్రీకాళహస్తిలో తెలుగుదేశం టికెట్ లేదని చెప్పడంతో ఆరు నెలలు ముందుగా హైదరాబాదు నుండి వచ్చి నేడు ఖర్జూర వ్యాపారం చూస్తూ శ్రీకాళహస్తి ప్రజలను పచ్చి మోసం చేస్తున్నారని, పెత్తందారులు తెలుగుదేశం పక్కన ఉంటే పేద ప్రజలందరూ జగనన్న పక్కన ఉన్నారని వారి ఆశీర్వాదాలు ఉన్నంతవరకు ఎవరు ఏమి చేయలేరు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో పేద ప్రజలకు సెంటు స్థలం ఇస్తుంటే దాన్ని కూడా రాజకీయం చేసి పేద ప్రజలు కడుపు కొడుతున్నారు మీ జడుపులకు నేను పేద ప్రజల కోసం నా ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా మీ కష్టాలు తీర్చడం కోసం ఒక పనిమనిషి లాగా నేను నా బిడ్డ ఇద్దరం ఉన్నామని తెలిపారు.పేద ప్రజల సంతోషం కోసం అనునిత్యం శ్రమిస్తున్న జగనన్నకు మీ అందరి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, జనార్ధన్ రావు పవర్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసు నాయుడు, గుమ్మడి బాలకృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, ముత్యాల పార్థసారథి, మునిరత్నం, మాధవయ్య, పటాన్ ఫరీద్, చంద్రయ్య నాయుడు, ఢిల్లీ బాబు, చందమామల కోటయ్య, పసల కృష్ణయ్య, కొల్లూరు హరినాయుడు, శ్రీవారి సురేష్, ఫజల్, శివ కుమార్ యాదవ్, మధు రెడ్డి, దాము, రుసేంద్రమని, ప్రమీలమ్మ, శ్యామల, మాధవి, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్పందన సమస్యలను

# సత్వరమే పరిష్కరించండి

### - జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:**

స్పందన కార్యక్రమంలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ ఎన్.రాజశేఖర్ తో జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు జిల్లా జాయింట్ కలెక్టర్ కు తమ వినతులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు గైకొని పరిష్కరించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

## ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన



**కుప్పం, మేజర్ న్యూస్:**

కుప్పం లయన్స్ క్లబ్ మరియు శాంతి డెంటల్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో కుప్పం మండలం నడుమూరు మోడల్ స్కూల్ లో సోమవారం నాడు ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శాంతి డెంటల్ క్లినిక్ తరుపున మారుమూల ప్రాంతంలోని పేదవారికి తమ ఆసుపత్రి తరఫున ఉచిత వైద్య శిబిరాలను నిత్యం నిర్వహిస్తుంటామని శాంతి డెంటల్ క్లినిక్ అధినేత డా. సుదర్శన్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన సేవా సంస్థ లయన్స్ క్లబ్ లో తాను కూడా ఒక సభ్యుడు కావడం వారి సమక్షంలో ఇటువంటి సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఉండడం తమకు ఎంతో గర్వంగా ఉందని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్య సేవలు అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అదేవి ధంగా లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ డా.ఎ. మహేష్ మాట్లాడుతూ తమ లయన్స్ క్లబ్ సభ్యులైన డాక్టర్ సుదర్శన్ పేదవారికి సహాయం చేయడంలో ఎన్నడు ముందుంటారని, అదే విధంగా ఈ రోజు 550 మంది విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి అందరికి పేస్ట్ మరియు బ్రష్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ కార్యదర్శి పి.జి.సెల్వం, సభ్యులు సెంథిల్, చరణ్,లెనిన్, నడుమూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హరిణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుప్పం పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు





**కుప్పం, మేజర్ న్యూస్:**

కుప్పం పట్టణంలోని పబ్లిక్ స్కూల్‌లో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగ వల్లులతో సుందరంగా తీర్చిదిద్దారు. భోగి మంటలు, గంగిరెద్దులతో ప్రారంభించి గొబ్బెమ్మలు, పొంగళ్లతో ఆట పాటలతో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ముగ్గుల పోటీలు, హరి దాసు కీర్తనలు, సోది చెప్పడం అందరినీ ఆకట్టుకున్నది. ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ తెలుగు సాంప్రదాయ దుస్తులు ధరించి తెలుగు పండుగల విధానాన్ని విద్యార్థులకు క్రమ శిక్షణతో నేర్పడం విశేషం. కుప్పం పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించిన నాటి నుంచి ప్రతి సంవత్సరం సంక్రాంతి వేడుకలను, దసరా వేడుకలను, రంజాన్ సంబరాలు, క్రిస్మస్ వేడుకలను ఆనవాయితీగా జరుపుకోవడం విశేషం. ఇక్కడ క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు విద్యార్థులకు అవసరమైన అనేక నైపుణ్యాలు స్థానిక పండుగల విధానాలు అన్నీ నేర్పించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సంక్రాంతి సంబరాల్లో చైర్ పర్సన్ శాంతా నాగరాజు, ప్రిన్సిపాల్ సుప్రియ, హెడ్మాస్టర్ ప్రియా, మహేష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక కేలండర్‌ను ఆవిష్కరించిన రెస్కోచైర్మన్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:**



కుప్పం నియోజకవర్గ ప్రముఖ వైసిపి నేత రెస్కో చైర్మన్ జివస్ సెందిల్ కుమార్ సూర్య దినపత్రిక కేలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యా దినపత్రిక నిజాలను నిర్భయంగా పక్షపాతం లేకుండా ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుని అధికారుకు సమస్యలను తెలియపరచి పేదల పక్షాన రాజీలేని పోరాటం చేస్తూ సమస్యలను ఎత్తిచూపుతూ అధికారులకు నాయకులకు ప్రజలకు సంఘసంస్కర్తలకు మధ్య వారధిలా పనిచేస్తూ ముందుకు పోవాలి అని ఇదే విధంగా మీసేవలు అందించాలని తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ సూర్య ఇంచార్జ్ రిపోర్టర్ ఎన్వి చలపతి పాల్గొన్నారు.

## బంగారు కుదువ
# దుకాణాల మోసాలు

- వినియోగదారుల నెత్తిన కుచ్చుటోపీలు
- పట్టించుకోని అధికారులపై మండిపాటు
- చౌడేపల్లి లోని బంగారు ఆభరణాలు అమ్మకాలపై కూలి తరుగు పేరిట మోసాలు
- నాణ్యతలేని బంగారు వెండి విక్రయాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

చెప్పేది ఒకటి -ఇచ్చేది మరొకటి విక్రయాల్లో80శాతం మెల్టింగ్ మెలికలతో 22 క్యారెట్లు అయితే 75శాతంపై 80 శాతం డబ్బులు వినియోగదారులకు విక్రయించి భారీ స్థాయిలో కుచ్చుటోపి వేస్తున్న పరిస్థితులు నేపథ్యంలో చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి లోనే భారీ స్థాయిలో సామాన్య వినియోగదారులను బంగారు వెండి దుకాణదారులు ఫైనాన్స్ వ్యాపారం పేరిట, భారీ స్థాయిలో మోసం చేస్తున్నట్లు సమాచారం ఉంది, ఇది క్రమేపి జరుగుతున్నప్పటికీ ఈ విషయం అధికారులు దృష్టికి పోక్కిన పట్టించుకునే పరిస్థితిలో లేరు, చౌడేపల్లి లో 100కి 85శాతం ప్రజలు కూలి పనులపై ఆధారపడి బతికే నిరుపేద సామాన్య మధ్య తరగతి ప్రజలే కావడం, బంగారు వెండి కుదవ మరియు ఫైనాన్స్ వ్యాపారులకు కలిసి వచ్చిన వ్యాపారంగా మార్చుకున్నారు. బంగారు వెండి, నాణ్యత ప్రమాణాలు, మరియు తూకాల్లో మోసాలు, మరియు బంగారుపై అంతగా పట్టు లేకుండా, పోవడమే ఈ బంగారు కుదవ ఫైనాన్సు వ్యాపారులకు కలిసొచ్చిన అదృష్టంగా మారిందని చెబుతున్నారు, వినియోగదారుల పైన 75% మెల్టింగ్ 80% పరిధిలో విక్రయాలు జరిపి, బంగారు ప్రతిగ్రాముపై సుమారు 500 రూపాయలు మట్టితో అధిక వసూలు చేసుకుంటూ, దుకాణాలు నెలకొల్పి విక్రియాలు జరిపి యాడాది లోపే కోట్లాది రూపాయలకు పడగెత్తే బంగారు వెండి దుకాణాల వ్యాపారాలు ఎంత స్థాయిలో చీటింగ్ చేస్తుందో దీన్ని బట్టి తెలుస్తుంది. అదే కాకుండా నిఘా విభాగాల కనుకప్పి, అక్రమ బంగారు వెండి స్మగ్లింగ్ విక్రయాలు మరియు కొనుగోలు కూడా ఈ బంగారు వెండి దుకాణాల యాజమాన్యం పరిధిలో స్మగ్లింగ్ కూడా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉంది. నేడు చౌడేపల్లి పరిధిలో సుమారు 10 దాకా ఇదే బంగారు వెండి దుకాణాలు కొదవ ఫైనాన్స్ వ్యాపారం పేరిట సందుకు గొందికి ఉన్నాయి. వ్యాపారులు వినియోగదారుల నెత్తిన తమ నిర్వహణ భారం అంతా మోపుతూ అధిక ఆశతో ఇక్కడి వినియోగదారులను దగా చేస్తున్నారు. మరియొక విలువైన సమాచారం కూడా లేకపోలేదు, చౌడేపల్లి లో ఈ బంగారు వెండి దుకాణాలు పేరట సేట్లుగా మారుతున్న పలువురు ఈ దగా వృత్తిలో పడి నిజమైన స్థిరపడిన షేటు సామాజిక (జైన్) మచ్చ తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు సేటుగా చలామణి అవుతూ సిగ్గుమాలిన పనులు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. బంగారం నాణ్యత 9.6 క్వాలిటీతో ఇవ్వాల్సిన దుకాణదారులు కనీసం 75 శాతం క్వాలిటీకూడా ఇవ్వడం లేదు నని పలువురు వినియోగదారులు కాకుండా బంగారు దుకాణం దారులే ఇలా వినియోగదారులనుషారామా మూలిసాగుతున్నాయి. కట్టడి చేసే అధికారులు చేతులు కలుపుతున్నారని విమర్శ:-వినియోగదారులను మోసం చేస్తున్న ఈ వ్యాపారుల పట్ల సంబంధిత అధికారులు సానుకూలంగా వ్యవహరిస్తున్నారని కట్టడి చేసే ప్రయత్నంలో దుకాణ యజమానుల తో చేతులు కలుపుతున్నారని, విమర్శలు కూడా లేకపోలేదు, బంగారు కొదవ మరియు ఫైనాన్స్ దుకాణాల్లో జరుగుతున్న మాసాల పట్ల ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కట్టడి చేసి వినియోగదారులనెత్తిన పడుతున్న మోసకరభారం నుండి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కాణిపాకం గణనాధుని సేవలో జమ్మూ,కాశ్మీర్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి



**ఐరాల,(మేజర్ న్యూస్)**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని జమ్మూ,కాశ్మీర్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి, లీగల్ సర్వీసు అథారటీ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ తష్టి రబస్తాన్ కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపర్ డెంట్ , వాసు, అర్చకులు,వేదపండితులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు.అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెదపండితులచే అశ్వరచన చేసిన అనంతరం వారికి ఆలయ సూపర్ డెంట్ చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు.శేషవస్త్రాలు అందజేశారు.

### భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి
# బాధ్యతగా పని చేస్తాం



**కుప్పం, మేజర్ న్యూస్:**

కుప్పం మండల పరిధిలోని అడవిబూదుగూరు గ్రామపంచాయతీ యారగూడచెను,అడవిబుదుగురు ఎస్సీ కాలనీ,వినాయకపురం,సామిడియమ్మ వంక, కడిచికొట్టలూర్, యనదిపురం, అడవిబుదుగురు బిసీ కాలనీ,వటికూత చెరువు,సపనకుంట గ్రామాల నందు కుప్పం నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ ఇంచార్జ్ మరియు శాసనమండలి సభ్యులు కె ఆర్ జె భరత్ సతీమణి కే ఆర్ జె దుర్గమ్మ "జగనన్నతో జనం – భరత్ అన్నతో మనం" కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పసుపు, కుంకుమ అందించి భరత్‌ని ఆశీర్వదించమని అభ్యర్థించారు. కుప్పం ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి బాధ్యతగా పని చేస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇంటికి,దారి సమస్యకు
# పరిష్కారం చూపండి

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**



వరదయ్యపాలెం మండలం,పాండూరు సచివాలయం పరిధిలోని బీసీ కాలనీ(ముత్తరాశి పాలెం)నందు చిట్టెటి సుబ్రహ్మణ్యం, తన ఇంటికి దారి సౌకర్యం కల్పించాలని మండల తహసీల్దార్ గౌరీ శంకర్ రావుకు వినతిపత్రం సమర్పించారు. తన కుటుంబపెద్దలు గత 20సంవత్సరాలనుండి ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఇళ్ళు నిర్మించుకుని, పంచాయితీకిపన్నులు కట్టుకుంటూ,నివసిస్తున్నామని తహసీల్దార్ కు తెలిపారు.దారి సమస్యకు శాశ్వత పరిష్కారము చూపాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కొందరు ప్రభుత్వ రెవిన్యూ సిబ్బంది తనను ఇబ్బంది పెడుతున్నారని,దిక్కు ఉన్న చోట చెప్పుకో అని అనుటున్నారని తహసీల్దార్ కు తెలియజేసినట్లు, చిట్టెటి సుబ్రహ్మణ్యం తెలిపారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ గౌరీ శంకర్రావు, విఆర్‌ఓ ఆదిలక్ష్మికి తగు సూచనలు ఇచ్చి, సమస్య పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు ఇంటింటికి పంపిణీ



**కుప్పం, మేజర్ న్యూస్:**

అయోధ్య నుండి వచ్చినటువంటి అక్షింతలను ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం కుప్పం విజయలక్ష్మి రోడ్డులో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అయోధ్యలో రాముని గుడికి సాయం చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, గోపీనాథ్, తులసీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

స్పందన వినతులు
## సకాలంలో పరిష్కరించండి
- కమీషనర్ డా. జె అరుణ



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని నగర కమిషనర్ డా. జె అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కమీ షనర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతులపై అక్కడికక్కడే అధికారులతో చర్చించారు. సమస్యలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాల న్నారు. స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం 4, పట్టణ ప్రణాళిక విభాగం 1 చొప్పున మొత్తం 5 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలలో తిరుమల ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** 2023 సైన్స్ జన విజ్ఞాన వేదిక చెకుముకి జిల్లా స్థాయి పోటీలలో పెనుమూరులోని శ్రీ తిరుమల ఆదర్శ విద్యాభవన్ విద్యార్థులు తమ ప్రతిభను ఘనపరి చారని పాఠశాల ప్రిన్సిపల్ ద్రాక్షాయిని తెలిపారు. సోమ వారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సైన్స్ జనవిజ్ఞాన వేదిక చెకుముకి పోటీలలో మండల స్థాయి గెలుపొంది , పలమనేరులోని జిల్లా పరిషత్ బాలిక ల పాఠశాలలో జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో తమ పాఠశాలకు చెందిన పదో తరగతి జి మానస, 9వ తరగతి నందకిషోర్, ఏడో తరగతి పి మహిత, జిల్లాస్థా యి పోటీలలో తమ ప్రతిభను కనబరిచారని గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారని తెలిపారు. అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## వీసీకి అభినందనలు తెలిపిన చక్రవర్తి రెడ్డి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డిని సోమవారం ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థల అధినేత డివిఎస్ చక్రవర్తి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సోమవారం ఎస్ వి యూలో వీసీ చాంబర్లో శ్రీకాంత్ రెడ్డిని చక్రవర్తి రెడ్డి కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు.

# పారిశుద్ధ్య పనుల పై ప్రత్యేక పర్యవేక్షణ
## - నగర కమీషనర్ అరుణ



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగరంలో మార్కెట్లు, ప్రధాన కూడ ళ్లు, రద్దీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పక్కగా చేపట్టాలని నగర కమిషనర్ డా. జె అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో.. సోమవారం ఉదయం నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించారు. కొంగారెడ్డిపల్లి, చర్చి వీధిలోని కూరగాయల మార్కెట్లు, ఫిష్ మార్కెట్లను తనిఖీ చేశారు. స్థానిక దుకాణదారులతో మాట్లాడారు. కార్మికుల సమ్మె నేపథ్యంలో దుకాణదారులు, వ్యాపారస్తులు మున్సిపల్ సిబ్బందికి సహకరిం చాలన్నారు. వ్యర్థాలను ఇష్టారాజ్యాంగా పడేయ కుండా చెత్త తరలించే వాహనాలకు అందించాల న్నారు. మార్కెట్ల వద్ద, ప్రధాన సర్కిల్స్, రద్దీ ప్రాంతాల్లో రోజూ చెత్తను తరలించాలన్నారు. ఇందుకోసం అవసరమైన సిబ్బందిని సమకూర్చు కొని పనులు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. అన్ని వార్డుల్లో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం పారిశుద్ధ్య కార్యక్రమాలు మెరుగ్గా చేపట్టాలన్నారు. ఎక్కువ వ్యర్థాలను ఉత్పత్తి చేసే హోటల్స్, మాల్స్, ఇతర సంస్థలను సమన్వ యం చేసుకొని వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. వర్షాల నేపథ్యంలో ఎక్కడ డ్రైనేజీ బ్లాక్ లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోక నాథం, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యద ర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

డిగ్రీ సర్టిఫికెట్లు బొరుగుల పొట్లాల
# కట్టుకోవడానికి సరిపోతాయ్..
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణకు బొరుగుల పొట్లం అందజేసిన తెలుగు యువత

- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు

- తిరుపతిలో తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ డిగ్రీ, పీజీ, బీటెక్ సర్టిఫికెట్లుతో బొరుగులు, పల్లీలు కట్టి వినూతన నిరసన...



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో డిగ్రీ సర్టిఫికెట్లు దేనికి పనికిరావుని, కేవలం బొరుగులు, పల్లీలు కట్టుకోవడానికి మాత్రమే సరిపోతాయని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవి నాయుడు ఎద్దేవా చేశారు. సోమవారం తిరుపతిలో తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ల ఆధ్వర్యంలో డిగ్రీ, పీజీ, బీటెక్ సర్టిఫికెట్లతో బొరుగులు, పల్లీలు పట్టి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిగ్రీ సర్టిఫికెట్లలో బొరుగులు పొట్లంకట్టి సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణకు అందజేసి నిరసన తెలిపారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ జగన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో ఉద్యోగం లేదు, ఉపాధి లేదు, పరిశ్రమలు లేదు, పెట్టుబడులు రాలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల్లో ఒక్క నోటిఫికేషన్ అయినా విడుదల చేసేవా జగన్ అంటూ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను నయవంచన చేసి గొంతు కోశాడని, ఐదు సంవత్సరాల నుండి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా యువతను సర్వనాశనం చేశారని ఆరోపించారు. పోలీస్ శాఖ, ఇరిగేషన్ శాఖ, పంచాయతీరాజ్ ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్క శాఖలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని అసమర్థ జగన్ రెడ్డిని ఈ రాష్ట్రం నుండి తరిమి కొడతామని ..జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకొస్తానే ఉద్యోగాలు వస్తాయని నమ్మి ఉద్యోగాలు రాకపోయేసరికి కొన్ని వందల మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని వాళ్ళ ఉసురు జగన్మోహన్ రెడ్డికి తగులుతుందని హెచ్చరించారు. అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పీజీలు పీహెచ్డీలు బీటెక్ ఎంటెక్ ఇతర చదువులు చదివి ఉద్యోగాలు రావని తెలుసుకొని ఈ సర్టిఫికెట్లు దేనికి పనికిరావు అంటూ తిరుపతి మున్సిపల్ కార్యాలయం వద్ద ఆ సర్టిఫికెట్లతో బొరుగు పొట్లాలు పల్లి పొట్లాలు కట్టి నిరసన వ్యక్తం చేస్తున్నామని వారు తెలిపారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు లేక మత్తు కు బానిసలుగా మారారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాల నుండి నేను కూడా జాబ్ క్యాలెండర్ ఎప్పుడు ప్రకటిస్తావు జగన్ రెడ్డి అంటూ అనేకసార్లు ప్రశ్నించడం జరిగింది ఆయనేమో సాక్షి క్యాలెండర్ ప్రకటిస్తున్నారు తప్ప జాబ్ క్యాలెండర్ ప్రకటించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు నా మద్దతు ఉంటుందని నేను కూడా మీ పక్షాన పోరాటం చేస్తానని ఆయన అన్నారు మీ భవిష్యత్తు చూస్తుంటే భయమేస్తుందని యువత జీవితాలు నాశనమైనాయని ఆయన కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు హేమంత్ రాయల్,అధికార ప్రతినిధి తోటవాసు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, రఫీ, రంజిత్ నాయుడు, శ్రీరామ్ బాబి, లోకేష్ రాయల్, గోపి, హరిలు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్



**తిరుపతి అర్బన్ మేజర్ న్యూస్..** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం తిరుపతి శాఖ నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను సోమవారం జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ భవన్ కమిటీ,ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ కు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. చెంగలరాయులు, కోశాధికారిఎం. ధనుంజయులు, ఉపాధ్య క్షులు మైఖేల్ ఆర్టీసీ ఆర్ఎస్ తిరుమల,గుబారజు ఏకాంబరం ఆర్టీసీ,సంఘం సభ్యులు సురేష్ నాయక్, భీమ్లా నాయక్,శ్రీనివాసులు, మోహన్,రఘు, తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీలో డిబేట్ కాంపిటీషన్స్



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఈ నెల 19వ విజయవాడలో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర హ ఆవిష్కరణను పురస్కరించుకొని మహి ళా విశ్వవిద్యాల యం ఎన్ఎస్ఎస్ విభాగం, దీని స్కూల్ ఆఫ్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ జస్టిస్ అనే అంశంపై డిబేట్ కాంపిటీషన్స్ నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యావతి ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు డిబేట్ కాంపిటీషన్స్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుచు కున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డీన్ స్టూడె ట్స్ ఎఫైర్స్ ప్రొఫెసర్ జె. కాత్యాయని, కాంపిటీషన్స్ న్యాయ నిర్ణేతగా డాక్టర్.టి. శిరీష విద్యా విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** నెల 19వ తారీఖున విజయవాడలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ సందర్భం గా విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులకు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి జీవిత చరిత్రను తెలియజేశారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన జన్ భాగిదారి కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలో నిర్వహిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాజేంద్ర, సచివాలయ సంక్షేమ విద్యా సహాయకు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి
- స్పందనలో జెసికి ఫిర్యాదు చేసిన వాసు కుమార్ గౌడ్



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** సత్యవేడు, నాయుడుపేట డివిజన్ పరిధిలోని తడలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే మెనూ అనుసరించ కుండా అక్కడి వార్డెన్ విద్యార్థులకు అందాల్సిన పౌష్టికాహార వస్తువులను మాయం చేస్తున్నారని ఏపీ బీసీ సంక్షేమ సం ఘం, విద్యార్థి విభాగం రాయలసీమ అధ్యక్షులు వాసు కుమా ర్ గౌడ్ ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఈ మేరకు వార్డెన్ పై జేసీకి ఫిర్యాదు చేశారు. వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఏర్పాటు చేసిన బీసీ హాస్టల్లో వార్డెన్లు ఎలా తమ చేతివాటం చూపుతుంటే విద్యార్థులు ఆరోగ్యంగా విద్యను ఎలా అభ్యసిస్తారు అని ప్రశ్నించారు. తడ బీసీ సంక్షేమ హాస్టల్లో జరుగుతున్న మెనూ తీరుపై విచారించి తగు చర్యలు తీసుకుంటామని జెసి బిసి విద్యార్థి సంఘం నాయకులకు హామీ ఇచ్చారు.

## ప్రారంభానికి
## పూర్ణకుంభం సర్కిల్ సిద్ధం చేయండి
### కమిషనర్ హరిత



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
ప్రారంభానికి పూర్ణకుంభం సర్కిల్ సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. ఆర్టీసి బస్టాండ్ వద్ద శ్రీనివాససేతు క్రింద ఏర్పాటు చేస్తున్న సుందరీకరణ పనుల్లో భాగంగా జరుగుతున్న పనులను సోమవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇదే సర్కిల్లో గతంలో పూర్ణకుంభం ప్రతిమ, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి విగ్రహం, తెలుగుతల్లి విగ్రహం వుండేవన్నారు. శ్రీనివాససేతు నిర్మాణంలో భాగంగా విగ్రహాలను భద్రపరిచి నిర్మాణం పూర్తి కావడంతో ఇదే సర్కిల్లో పూర్ణకుంభం ప్రతిమను, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి, తెలుగుతల్లి విగ్రహాలను, అదేవిధంగా సపాయి మిత్ర కార్మికుల విగ్రహాలను సుందరీకరణ పనులతో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. త్వరగా పనులు పూర్తి చేసి విగ్రహాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. విగ్రహాల కూడళ్ళలో సుందరీకరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పచ్చదనం పెంపుపై శ్రద్ధ తీసుకోవాలని ఇంజనీర్ చంద్రశేఖర్‌కు సూచించారు.

### ఏపీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులుగా లక్ష్మీపతి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులుగా తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్వో లక్ష్మీపతి ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్లో ఏపీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా పీలేరు డిఎఫ్ఓ జేవీ. సుబ్బారెడ్డి, విజయవాడ డిఎఫ్ఓ రవిశంకర్ శర్మలు వ్యవహరించారు. నూతన జనరల్ సెక్రెటరీగా విజయవాడ ఎఫ్ఆర్ఓ కే. శ్రీనివాసులు రెడ్డి, కోశాధికారిగా విశ్వేశ్వరయ్య, జాయింట్ సెక్రటరీగా ఏ.సౌజన్య, వైస్ ప్రెసిడెంట్ రాయలసీమ టి.ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఆంధ్రగా ఎస్ వి కె కుమార్, రిజనల్ సెక్రటరీ రాయలసీమగా అశోక్ యాదవ్, రిజనల్ సెక్రటరీ ఆంధ్రగా ఆర్. రాజాబాబు, అదన జాయింట్ సెక్రటరీగా పి.శ్రీనివాసరావులు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన లక్ష్మీపతి సిసిఎఫ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఆఫీస్ బేరర్స్‌ను అభినందించారు.

### ఎస్.జి.శంషాద్‌కి
## డాక్టరేట్ ప్రధానం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యా విభాగం పరిశోధన విద్యార్థిని షేక్ గౌశల్ శంషాద్‌కు డాక్టరేట్ ప్రధానం చేశారు. విశ్వవిద్యాలయం విద్యా విభాగం ఆచార్యులు నున్నా అనూరాధ మార్గదర్శకత్వంలో "ఎ స్టడీ ఆఫ్ నైన్ క్లాస్ స్టూడెంట్స్ ఇంగ్లీష్ అచీవ్మెంట్ ఇన్ రిలేషన్ టు సైకో సోషల్ వేరియబుల్స్"అనే అంశంపై ఆమె కు డాక్టరేట్ లభించిందని వర్సిటీ డీన్ ఎగ్జామినేషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శంషాద్ కి డాక్టర్ లభించడంపై రీసెర్చ్ సూపర్వైజర్, విద్యా విభాగం ఆచార్యులు, విద్యార్థినిలు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# సచివాలయాల్లో జన్ భాగీధారి
## : కమిషనర్ హరిత



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
కార్పొరేషన్ పరిధిలోని అన్ని సచివాలయాల్లో జన్ భాగీధారీ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ నెల 19న విజయవాడలో 120 అడుగులతో ఏర్పాటు చేస్తున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం విగ్రహావిష్కరణ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని అన్ని సచివాలయాల్లో జన్ భాగీధారీ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రతి సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, స్పందనలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా సచివాలయాల కార్యదర్శులతో జూమ్ మీటింగ్ నిర్వహించి 19న విజయవాడలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం సందర్భంగా ఈ నెల 10 తేదిన తిరుపతిలోని అన్ని సచివాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించాలన్నారు. అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయమార్గంలో నడుస్తానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను అని ఏర్పాటు చేసిన ఫ్లెక్సిపై సంతకాలు పెట్టించాలని సూచించారు. అలాగే నగరంలోని అంబేద్కర్ విగ్రహాలను శుభ్రం చేసి, సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. సోషియల్ జస్టిస్ అవేర్ నెస్ తీసుకొచ్చేందుకు ఎస్సి, ఎస్టి వార్డుల్లో, వెనుకబడిన వార్డుల్లో కార్యక్రమాలు చేపట్టాలని, స్కూల్స్, కాలేజీల్లో క్విజ్, ఎస్సే ప్రాయిటింగ్, డ్రాయింగ్ నిర్వహించాలని సూచించారు. డయల్ యువర్ కమిషనర్ కు 18, స్పందనలో 25 వినతులు అందాయని తెలిపారు. ఇందులో14వ వార్డులో పెండింగ్ పనులు పూర్తి చేయాలని, కేశవయానగుంటలో తారు రోడ్డు వేయాలని, హీరోహోండా షోరూమ్ దగ్గర రబ్బరు స్పీడ్ బ్రేకర్లు డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ఫోన్ ద్వారా స్పందనకు తెలియజేశారు. కేశవాయనగుంటలో కుక్కల బెడద వుందని, ఉల్లిపట్టెడలో కాలువను ఆక్రమించారని, నెహ్రూ నగర్లో రోడ్డును ఆక్రమించి ట్యాంక్ ఏర్పాటు చేసారని, కొన్ని చోట్ల రహదారులు పాడైనాయని, కాలువలు శుభ్రం చేయాలనే పిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాదవ్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, సెక్రెటరీ రాధిక, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు, సూపరెంట్లు, ఆర్.ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 30న వాహనాలు వేలం
### ఆర్టీవో సీతారామిరెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**



జిల్లాలోని ఆర్టీసీ డిపోలో వాహనాలకు ఈనెల 30వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి సీతారామరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనదలిచిన వారు ఐదువేల రూపాయలు ధరావత్తు రూపంలో నగదు చెల్లించి పాల్గొనాలన్నారు. ఇందులో మంగళం డిపోలోని మూడు మ్యాక్సీ క్యాబ్‌లు, ఐచర్, మహేంద్ర, టాటా గూడ్స్ వాహనాలు ఉన్నాయని, అలాగే శ్రీకాళహస్తి ఆర్టిసి డిపోలో రెండు మహేంద్ర ఆటోలు, బజాజ్ ఆటో మహేంద్ర మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ ఒకటి చొప్పున వాహనాలను వేలంపాట ఉంటాయని తెలిపారు. వేలం పాటలో ఆసక్తి కలిగిన వారు 30వ తేదీ 11 గంటలకు వేలం జరుగుతుందని, దీనిని వేలం పాట దారులు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టిటిడి ఉద్యోగాల కల
## సాకారం చేసిన భూమనకి రుణపడి ఉంటాం
### - టిటిడి చైర్మన్ భూమనను ఘనంగా సత్కరించిన చీర్ల కిరణ్



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
టిటిడి ఉద్యోగుల పాతికేళ్ళ ఇంటి స్థలాల కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ ఉద్యోగులు రుణపడి ఉంటామని టీడీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్యాంకు, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ తెలిపారు. సోమవారం రెండో విడత ఇళ్ల పట్టాల పంపిణీ ఈ సందర్భంగా చీర్ల కిరణ్ ఆధ్వర్యంలో డీడీటీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని టీటీడీ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలుపుతూ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ మీడియాతో మాట్లాడుతూ గత వారం మొదటి విడతలో 3518 మంది టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేసారన్నారు. నేడు మహతి ఆడిటోరియంలో రెండవ విడతగా 1703 మందికి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేశారన్నారు. తితిదే ఉద్యోగులకు సంక్రాంతి పండుగా 10 రోజుల ముందే వచ్చిందని, దాదాపు 430 ఎకరాలలో 5221 మంది ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వడం భారతదేశం లోనే ఎక్కడ జరగలేదని, ఇది ఒక చరిత్ర అని దీనికి అహర్నిశలు శ్రమించి, సహకరించి ముఖ్యమంత్రిని ఒప్పించి మెప్పించి ఉద్యోగుల కలను సాకారం చేసిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ ఉద్యోగులు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. టిటిడి ఇళ్ల పట్టాలకు కృషి చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డికి, దీనికి సహకరించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ధర్మ రెడ్డికి, తితిదే ఉన్నతాధికారులకు, అధికారులకు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున టీటీడీ ఉద్యోగులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రంగా నాయక్, హేమలత, సీ.సునీల్ కుమార్, శ్రీహరి, రేఖ, కొప్పర్తి శివ, అశోక్ కుమార్, విశ్వనాథం, శ్రీనివాసరావు, పెరుమాళ్, చిన్ని, కేశవులు, వంకీపురం పవన్, మణికంఠ, గంట భరత్, ధరణి కుమార్, పూల హరికృష్ణ, రూప్ సాగర్, అంకయ్య, జల్లా శివ ప్రసాద్, యుగంధర్ రెడ్డి, తులసమ్మ, గంగోజమ్మ, బిందు, తేజేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, రవికుమార్ రెడ్డి, సింగరబాబు, ఈశ్వర్, వెంకటేశ్వర బాబు, మురళి బాబు, హర్ష భరత్ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా
## ఆచార్య కృష్ణారెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 46వ వార్షిక సదస్సులో సంయుక్త కార్యదర్శిగా ఆచార్య నాగోలు కృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు. ఈనెల 6 తేదీ విశాఖపట్నంలో జరిగిన సదస్సులో ఆయనను ఎంపిక చేశారు. వారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రొసీడింగ్స్‌కు సంపాదకులుగా కూడా ఉన్నారు. కాగా డా.కృష్ణారెడ్డి యస్వీయూలోని ప్రాచీన భారతదేశ చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాఖలో ఆచార్యుడిగా పదవీవిరమణ చేశారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానముల మ్యూజియం ప్రత్యేక విధుల అధికారిగా వున్నారు. చరిత్ర, సంస్కృతి, సాహిత్యంపై 16 పుస్తకాలు ప్రచురించారు. వివిధ జర్నల్స్‌లో, పత్రికల్లో వ్యాసాలు 95 అచ్చయ్యాయి. జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో, సదస్సుల్లో సమర్పించిన పరిశోధన పత్రాలు 72 వరకు వున్నాయి. అనేక జాతీయ సంస్థల్లో జీవితకాల సభ్యులుగా వున్నారు. బోధన, పరిశోధనా రంగాల్లో చేసిన కృషికి గుర్తింపుగా అనేక సన్మానాలు, అవార్డులు అందుకున్నారు.

## ఘనంగా నాగూర్ మీరాస్వామి జెండా కట్ట మహెూత్సవం



**కరకంబాడి మేజర్‌న్యూస్ :** కరకంబాడి గ్రామంలో ఖాదర్‌బాస సోదరుడు బాన్‌బాష బారి ఆధ్వర్యంలో ఉన్న నాగూర్ మీరా స్వామి వారి జెండా కట్ట గత 65 పంవత్సరాలుగా చేయిచున్న గంథోత్సవం ఆదివా రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోస్‌కమిటి రేణిగుంట సొసైటీవారు, గౌసియా ఆశ్రమం రేణిగుంట వారి బృందాల వారు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఎస్ టి యు, డైరీ, క్యాలెండర్ ను వెదురుకుప్పం ఎంఈఓ లు మహేశ్వరరావు, దామోదరం సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం ఎంఈఓ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు విద్యాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. మండలంలోని సంఘాలు సంఘటితంగా పనిచేసే మండలాన్ని జిల్లాలో అగ్రగామిగా నిలిచే విధంగా తోడ్పడాలని కోరారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలపై పోరాటంలో ఎస్ టి యు ముందుంటుందని, ఒకరితో ప్రారంభమైన ఎస్టియు ఈరోజు వేలాది మంది కార్యకర్తలతో వజ్రోత్సవం జరుపుకుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు సుబ్రహ్మణ్యం, పరమాత్మ, పరదేశి, వాసుదేవ రెడ్డి, పురుషోత్తం, న్యాయం తుల్ల, ఈశ్వర ఆనంద్, హరిబాబు, రవి కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## సామాజిక న్యాయ మహాశిల్పం సంతకాల సేకరణ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని పెరుమాళ్ళపల్లి సచివాలయంలో సోమవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సచివాలయం సిబ్బంది పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డి డి ఓ ధనలక్ష్మి, స్థానిక సర్పంచ్ శశికళ, వైసీపీ నాయకుడు ఆనంద రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## నగరం చెరువు వేలంపాట ద్వారా లక్షా 40 వేలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతి లో ఉన్న చెరువుల వేలం పాటకు సంబంధించి వేలంపాట నిర్వహించగా వేలంపాటలో నగరం చెరువు సంబంధించి వేలంపాట ద్వారా ఒక లక్ష 40 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో మణి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలంపాట స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ అధ్యక్షతన జరిగింది. మిగిలిన చెరువులు సంబంధించి వేలంపాటకు రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి, ఇఓపిఆర్డి లక్ష్మీపతి, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి వార్డు సభ్యులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

### వాసవి క్లబ్ గ్రేటర్ వాసవి కపుల్స్ క్లబ్

# పీలేరు సభ్యుల ప్రమాణ స్వీకారం

**కల్లూరు మేజర్ న్యూస్.**

ఆర్యవైశ్య కళ్యాణ మండపం పీలేరు నందు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 211 కు సంబంధించిన 30 క్లబ్బులకు ప్రెసిడెంట్స్, సెక్రటరీస్, ట్రెజరర్స్ లను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్.ఎస్ నాగభూషణం గారి ఆధ్వర్యంలో గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు గారు ప్రమాణ స్వీకారం చేఇచడం జరిగినది ఇందులో భాగంగా పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్ కు ప్రెసిడెంట్ గా ఆమూరి శివఫణేష్ , సెక్రటరీగా కొత్త మాసి గోవర్ధన ప్రసాద్,ట్రెజరర్ గా రాచపల్లి అనిల్ కుమార్ మరియు వాసవి కపుల్స్ క్లబ్ కు ప్రెసిడెంట్ గా బొగ్గరపు వెంకట సురేష్ , సెక్రటరీగా ఆమూరి శంకర్ నాథ్, ట్రెజరర్ గా బండారు ఉమా మహేష్ లను ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు ఆర్యవైశ్య సభ్యులు సంక్షేమానికి మా వంతు సహాయ సహకారాలను అందిస్తామని మరియు సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేస్తామని తెలియజేశారు. నూతన



కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భముగా పీలేరులో వెంకటాద్రి ఇండ్లు దగ్గర అయ్యప్ప స్వామి గుడికి మూడు సిమెంట్ బెంచ్ లను వీటి విలువ 12000 వీటిని రాచపల్లి అనిల్ కుమార్ గారు వితరణచేయడంజరిగినది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాచపల్లి బాలాజీ, ఇస్సా నాగలక్ష్మి, వెలవలూరి వెంకటేష్ బాబు,పులిరాజా ఆనంద్,పామిడి నాగరాజా,ఆమూరి మహీధర్,కూనప్రభాకర్,పామిడి జయచంద్ర, జూటూరు అరవింద్ బాబు, నరేంద్ర, గణపతి , చెంగయ్య , మహిళా మండలి ప్రెసిడెంట్ పామిడి మహాలక్ష్మి గారు ఆర్యవైశ్య సంఘం పామిడి మల్లికార్జున గారు మరియు సభ్యులు ,ఇంటర్నేషనల్ మరియు డిస్టిక్ ఆఫీసర్లు పాల్గొన్నారు .వీరిని ఎన్నుకోవడం పట్ల ఆర్యవైశ్య సంఘం వారు మరియు వాసవి క్లబ్ గ్రేటర్ వాసవి కపుల్స్ సభ్యులు హర్షం వ్యక్తం చేయడం జరిగినది

## యూటియఫ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షణ ఉద్యోగులకు ఆర్థిక సాయం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** న్యాయమైన సమస్యల సాధనకై సమగ్ర శిక్షణ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు యూటియఫ్ వరదయ్యపాళెం మండల శాఖ సంఘీభావం తెలిపారు. అరకొర జీతాలతో ఇబ్బంది పడుతున్న వారికి మద్దత్తుగా ఆర్థిక సాయం



చేయాలని,అందుకు సహకరించాలని ఇచ్చిన పిలుపుకు స్పందించి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు 33000 రూపాయలను ఇవ్వగా, యంటీఎస్ ఉపాధ్యాయులు కూడా వారివంతు సాయంగా 3000 రూపాయలను ఇవ్వడం జరిగింది. ఇలా వచ్చిన మొత్తం 36000 రూపాయలను,వరదయ్యపాలెం మండల సమగ్ర శిక్షణ ఉద్యోగులకు యుటియఫ్ మండల శాఖ అందించింది. పిలుపునిచ్చిన వెంటనే స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు వరదయ్యపాలెం మండల యుటియఫ్ తరపున అధ్యక్షులు శశికుమార్, ప్రధాన కార్యదర్శి యన్నం సురేష్ భగవాన్ ధన్యవాదములు తెలిపారు.

## ఎస్టీయూ నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండల విద్యాశాఖ కార్యాలయ ప్రాంగణంలో ఈరోజు మధ్యాహ్నభోజన విరామ సమయంలో రాష్ట్రోపాధ్యాయసంఘం ఎస్. టి.యు. అధ్యక్షులు లింగమూర్తి అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసి, నూతన సంవత్సర 2024 డైరీలు, క్యాలెండర్లు, జీవో పుస్తకములను



మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి, శ్రీమతి తిరుమల చేతుల మీదుగా ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా ఎస్ టి యు అధ్యక్షులు లింగమూర్తి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టియు ముందుండి రాజీలేని పోరాటం చేస్తుందని తెలియజేయడమైనది. ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగినది. విద్యాశాఖ అధికారులు ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి యూనియన్లు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యాశాఖలో ఏర్పడుతున్న కొత్త సమస్యల పరిష్కరణకు ఎస్టియు సంఘం ముందుండాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు ఆర్థిక కార్యదర్శి సుధాకర్ నాయుడు, మండల గౌరవాధ్యక్షులు రమణయ్య, ఉపాధ్యక్షులు పి మోహన్, డివిజన్ కో కన్వీనర్ ఆంజనేయులు, అదనపు ప్రధాన కార్యదర్శి డి తులసి నాగరాజ ,రాష్ట్ర కౌన్సిలర్ పురుషోత్తం ,జిల్లా కౌన్సిలర్ రవీంద్ర , కార్యవర్గ సభ్యులు శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేపల చెరువు వేలం ద్వారా 11,500 ఆదాయం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం ఆర్.కే.వి.బి. పేట గ్రామపంచాయతీ చేపల చెరువులకు సోమవారం వేలం పాట నిర్వహించడం ద్వారా 1,11,500 (ఒక లక్ష పదకొండు వేల ఐదు వందలు) రూపాయలు ఆదాయం వచ్చినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో గల అన్నూరు చెరువు రూ. 70,500/- మరియు పెద్దక్కమ్మ చెరువు రూ.41,000/- హెచ్చుపాట పలికినట్లు తెలిపారు. వచ్చినాదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.

## ఎన్నికలకు సిద్ధమైన రాజన్న ప్రగతిరథం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో రాజన్న ప్రగతిరత రథాలను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సోమవారం సిద్ధం చేశారు. ఈ మేరకు టాపు లేని జీపులను



కొనుగోలు చేసి వాటి టాప్ పైన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేశారు. అలాగే క్రింది భాగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ వెంకట్ మిథున్ రెడ్డి చిత్రపటాలతో పాటు ఫ్యాన్ గుర్తులను, పార్టీ గుర్తులను వేసి అత్యంత సుందరంగా ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత ప్రగతిరథం పరుగులు తీయనున్నది.

## చౌడేపల్లి యస్ యస్. ఏ ఉద్యోగ సిబ్బందికి ఎస్టీయూ ఆర్థిక సాయం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న సిబ్బంది అందరూ గత నెల 20వ తారీకు నుండి సమ్మెలో ఉండడం అందరికీ తెలిసిన విషయమే ఈ సందర్భంగా వారు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి చౌడేపల్లె ఎస్టియు శాఖ ఆధ్వర్యంలో వారికి 15,000/- వేల రూపాయలు ఆర్థిక సాయం మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి, శ్రీమతి తిరుమల చేతుల మీదుగా అందివ్వడం జరిగినది . ఈ సందర్భంగా అధ్యక్షులు లింగమూర్తి ఈ ఆర్థిక సహాయాన్ని అందించిన మండలంలోని ప్రతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బాచారి, ఎస్టియు నాయకులు రమణయ్య, సుధాకర్ నాయుడు, మోహన్, పురుషోత్తం, ఆంజనేయులు, రవీంద్ర, తులసి నాగరాజ, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది.



# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయుడు బాబురెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబురెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పురాతన సంస్కృతీ సంప్రదాయాలైన కట్టు,బొట్టు,పండుగ చేసుకునే విధానాలు అన్నింటిని భవిష్యత్ తరాలకు అందించాలని తెలిపారు. తెలుగు జాతి మనుగడ కలకాలం కొనసాగాలంటే మన సంస్కృతీ సంప్రదాయాలు పట్టుకొమ్మలు గా విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హరిదాసు వేషం వేసి చూపరులను బాగా ఆకట్టుకున్నారు. విద్యార్థినిలు గొబ్బెమ్మ ను తయారుచేసి గొబ్బి పాటలు పాడారు.విద్యార్థులందరూ రంగవల్లులు,సాంస్కృతిక ప్రదర్శనలతో చక్కగా అలరించారు. చీడపీడలు చెడు భావనలు భోగిమంటల్లో కాలిపోయి కొత్త ఆలోచనలు నూతన ఒరవడిని సృష్టించేలా విద్యార్థులందరూ పాఠశాల ముందు భాగంలో భోగి మంటలు వేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, మాధవన్,ఆంజప్ప,రాజేష్ బాబు,వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పులిచెర్ల మండలంలో సిమెంట్ రోడ్లు, ప్రభుత్వ భవనాలు నిర్మాణంలో భారీగా అవినీతి



**కల్లూరు మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజక వర్గం పులిచెర్ల మండలంలో అన్ని గ్రామ పంచాయతీలో సిమెంట్ రోడ్లు, ప్రభుత్వ భవనాలు నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందని టిడిపి నాయకులు ఆరోపించారు. సోమవారము పులిచెర్ల లో వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో జరిగిన సిమెంట్ రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, ప్రహరీ గోడల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలుతో కూడిన ఎం బుక్, ఎంత డబ్బు ఖర్చు చేశారు. తదితర అంశాలను సమాచార హక్కు చట్టం ద్వారా స్థానిక అధికారులను అడగడం జరిగిందని ఇప్పటివరకు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇదివరకే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, మోహన్ దాస్ ,గోపి నాయుడు ,నజీర్ ,రాజేష్, సుబ్రహ్మణ్యం ,భాస్కర్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి చేయూతనందిస్తాం

**- ఆగ్రో ఫౌండేషన్ చెన్నై**

**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ :** వరదయ్యపాలెం మండలంలోని పాండూరు గ్రామ వ్యవసాయ రైతులకు అపోలో టైర్స్ సిఎస్ఆర్ నిధుల క్రింద మూడు సంవత్సరాల పాటు ఆగ్రో ఫౌండేషన్ చెన్నై వారిచే వివిధ పథకాల ద్వారా చేయూతనందిస్తామని అగ్రి స్పెషలిస్ట్ రమేష్ రాజా సోమవారం రైతులతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సమావేశం కోదండరామస్వామి ఆలయం ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాలకు నీళ్ల వెళ్లి కాలువలకు మరమ్మత్తులు చేయడం,రైతు పంట పొలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం,రైతులు గ్రూపులుగా ఏర్పడి రుణాలను పొందవచ్చని ఆయన తెలిపారు.సామూహిక రైతు సంక్షేమం కోసం స్ప్రేయర్లు,క్రిమిసంహారక ముందులు,ఉచితంగా అందజేస్తామని తెలిపారు.వ్యక్తిగతంగా రైతులు,తమ పంట పొలాల్లో టేకు,ఎర్రచందనం,మామిడి మొక్కలను నాటుకునే వారికి,ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.పంట పొలాలకు వెళ్ళు కాలువలలోని డ్రైనేజీని తొలగించి,మరమ్మత్తులు,చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మారియా మార్గేడ్ కోఆర్డినేటర్ తో పాటు,కవిత కృష్ణయ్య,పి శ్రీనివాసులురెడ్డి,ప్రతాప రెడ్డి, జయచంద్రారెడ్డి, కొండయ్య,నాగరాజు యాదవ్, చెంగల్రాయులు, మునికృష్ణయ్య,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కార్మికుల సమ్మెకు సిపిఐ అండ

**- ప్రభుత్వానికి జగన్ కు చివాట్లు - అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర బంద్ కు సిద్ధం**




**చంద్రగిరి, మేజర్ న్యూస్:** నేటికి అంగన్వాడి సమ్మె 28వ రోజుకు చేరుకుంది ప్రభుత్వం అంగన్వాడీల పై ఎస్మ ప్రయోగించడం కోసం జీవో నెంబర్ రెండు ను తీసుకువచ్చింది. దీనిని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్రంగా వ్యతిరేకించారు. చంద్రగిరి లో అంగన్వాడీ కార్మికులు చేస్తున్న పోరాటానికి ఆయన వెళ్లి సంఘీభావం ప్రకటించారు. జోరున వర్షం అయినా లెక్క చేయక వర్షంలో తడుస్తూనే అంగన్వాడీల ప్రదర్శనలో ఆయన పాల్గొని వారికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కవోని దీక్షతో 28 రోజులుగా అంగన్వాడీల మూడు సంఘాలు కలిసి ఐక్యంగా పోరాటం నడపడం ఐక్య పోరాటాలకు ఇది నాంది అన్నారు. ఇలాంటి అంగన్వాడీ తల్లులపై ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, సమస్యలను పరిష్కరించడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చేతకావడం లేదన్నారు. ఆయనకు భజన చేసే వారు తప్ప విమర్శలు తప్పులను ఎత్తి చూపేవారు నచ్చటం లేదన్నారు. రాష్ట్రంలో పాలన సజావుగా సాగటం లేదని, ఆంధ్రప్రదేశ్ ను ఆందోళనా ప్రదేశ్ గా జగన్ మారుస్తున్నాడన్నారు. రాష్ట్రంలో పేద ప్రజానీకం గాని, కార్మికులు గాని ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. నేను సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తున్నానని గొప్పలు చెప్పుకోవడం తప్ప, పెరిగిన ధరలను అదుపు చేయడంలో, కార్మికులకు జీతాలు పెంచడంలో, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో, విభజన చట్టంలోని హామీలు రాష్ట్రానికి తీసుకురావడంలో, కేంద్రంపై ఒత్తిడి చేసి రాష్ట్రానికి రావలసిన నిధులు సాధించటంలో, జగన్మోహన్ రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందారని వెల్లడించారు. ఈ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక అర్హత కోల్పోయారని లక్ష అరు వేల మంది మహిళా తల్లుల పై కక్ష సాధింపు పూనుకోవడం చాలా సిగ్గుచేటు అనక ఆయన అన్నారు. సొంత తల్లితో చెల్లితో వస్తున్న సమస్యలు పరిష్కరించలేని వాడు ఈ రాష్ట్రంలో ఉన్న లక్షా అరు వేలమంది అంగన్ వాడి తల్లుల సమస్యలు పరిష్కరిస్తారని మనం ఆశించడమే తప్పని ఆయన ద్వియపుట్టారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని అంగన్వాడీ కార్మికులకు ఆయన ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, జీవో నెంబర్ రెండును రద్దు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర బంద్ కు సైతం వెనకాడమని ఆయన జగన్మోహన్ రెడ్డిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి ఎఐటియుసి నాగరాజమ్మ, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి సిఐటియు వాణిశ్రీ, ఏఐటియుసి నాయకులు వైఎస్ మనీ లాజరస్, శ్రీనివాసులు ముద్దుకృష్ణ, సుశీల, సుజాత, శ్రీనివాసులు, కార్తీక్, సెల్వ తదితరులు పాల్గొన్నారు

# విలేజ్ క్లినిక్‌లను సందర్శించిన కేంద్ర బృందం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద కొండామర్రిలో కేంద్ర బృదం పర్యటన. ఢిల్లీ కేంద్ర బృందం వైద్య సేవల క్వాలిటీ అభివృద్ధి అధికారులు డాక్టర్ దీపక్ మరియు డాక్టర్ నిషు మరియు జిల్లా క్వాలిటీ అసెస్మెంట్ అధికారి డాక్టర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో చౌడేపల్లి మండలం పెద్దకొండామర్రి డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ నందు అందుబాటులో ఉన్న వైద్య సేవలు, మందులు, క్లినికల్ ల్యాబ్ లు, పరిశుభ్రత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవల ను ఆరా తీసి, రోగులతో స్వయంగా మాట్లాడి అభివృద్ధి ప్రణాళికను రూపొందించారు. ఈనెల లో వెంగళపల్లి , కాగతి, దిగువపల్లి, పరికిదొన వైయస్ఆర్ విలేజ్ క్లినిక్లను సందర్శించి ఇదే విధముగా అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ పూజ, హెల్త్ సూపర్వైజర్, ఎ యల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు, మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంతోనే మహిళా సాధికారత

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంతోనే మహిళా సాధికారత చేకూరిందని మండల వైకాపా అధ్యక్షులు అంజిబాబు అన్నారు. సోమవారం మండలం లోని ఆమణిగుంట, పెద్దాయల్లకుంట్ల,కొండయ్యగారి పల్లి, చింతమకులపల్లి గ్రామ పంచాయతీలలోని ద్వాక్రమహిళలతో వై యస్ ఆర్ ఆసరా ప్రి లాంచింగ్ కార్యక్రమం స్థానిక ఎంపీపీ, వైస్ ఎంపీపీలు గాజుల రమూర్తి ,నరసింహ యాదవ్,సుధాకర్ రెడ్డిలతో కలసి నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు మండలంలో మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , మరియు పార్లమెంటు సభ్యులు మిదున్ రెడ్డి ఆశీస్సు లతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందినది అన్నారు. రానున్న ఎన్నికలలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిదున్‌ను ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ రుక్మిణమ్మ, సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, సర్పంచులు, ఎంపీటీసీలు సావిత్రి, రఘు రామిరెడ్డి, అనూరాధ, హైమవతి, శ్రీరాములు, మునెమ్మ, నాయకులు రవికుమార్ రెడ్డి, బాబురెడ్డి, మల్లీశ్వర్ రెడ్డి, ఏ పి యమ్ సర్వోత్తం రెడ్డి, సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో ఔషధాలు తయారీ సులభం

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఔషధాలు తయారీ సులభతరమని యూఎస్ఏ చెందిన ఆస్కార్ బయో సైన్సస్ డైరెక్టర్ అయ్యప్పన్ చతుర్వేదుల అన్నారు. సోమవారం రామచంద్రపురం మండలంలోని వెంకటరామపురం సమీపంలో గల సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల లో రెండు రోజుల ఎమర్జెన్సీ ఇన్నోవేటివ్ ట్రెండ్స్, చాలెంజన్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవెలప్ మెంట్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ వలనే కోవిడ్ ఔషధాలను వెంటనే మార్కెట్ లోనికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం నిరంజన్ బాబు మాట్లాడుతూ వ్యాధుల నిర్ధారణలో డ్రగ్ డిజైనింగ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ కె శర్వాన్ కుమార్, వివిధ విభాగాధిపతులు, బోధన సిబ్బంది వివిధ కళాశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు సదస్సులో పాల్గొన్నారు.

# మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**కల్లూరు మేజర్ న్యూస్ :** పులిచెర్ల మండలం జాంద్రపేట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులకు అన్నదాన కార్యక్రమం తెలిపారు.

# జీఎస్టీ బిల్లు అడిగారని షాపులో చెప్పులు లేవన్నారు

**చౌడేపల్లి (మేజర్ న్యూస్) :** మండలం లో చౌడేపల్లి బస్టాండ్ సెంటర్లో జి యస్ టి బిల్లు అడిగారని షాపులో చెప్పులు లేవని అన్నారు.మండలం లోని చారాల లకు చెందిన వారు నేడు ఉదయాన్నే చెప్పులు కొనడానికి వెళ్ళారు. ఐతే బస్టాండ్ సెంటర్లో గల చెప్పులు షాపు యజమాని చెప్పులు బేరం లో లోకల్ కంపెనీ చెప్పులను ఎక్కువ రేటు చెప్పాడు ఐతే వారు జి యస్. టి బిల్లు ఇస్తే మీరు అడిగినంత ఇస్తానని చెప్పగా నువ్వు ఎవరు,నీ క్యాడర్ ఏమి,,నీ ఐడెంటిటీ కార్డు చూపించు అంటూ మాట్లాడినాడు.జి యస్ . టి బిల్లు లేకపోతే ఎలా అని అడిగితే నీకు చెప్పులు ఇవ్వనని చెప్పాడు. ఇలా ఎంతమందిని మోసం చేస్తున్నారని అడిగితే నీకు దిక్కున్నచోట చెప్పుకో ఎవడు వస్తాడో చూస్తాను అంటూ నానా దుర్బాషలు ఆడినాడు.అంటే చౌడేపల్లి మండలం లో చాలా మామూలు బిల్లులు కూడా ఇవ్వలేని స్థితిలో ఉన్నారని తెలుస్తుంది. కావున సంబంధిత అధికారులే తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై ఆదర్శ మండల ఐసిపిఆర్ విఏఓ లకు శిక్షణా కార్యక్రమం

**శాంతిపురం మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం ఆరోగ్య పథమని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు అన్నారు. సోమవారం శాంతిపురం మండలము నిర్వహించిన సమావేశం లో డివిజన్ స్థాయి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్గానిక్ పంటల కోసం ప్రజలు సుదూర ప్రాంతా లకు సైతం వెళ్తున్నట్లు తెలిపారు.ప్రజల్లో ఆరోగ్య కరమైన పంటలపై అవగాహన పెరిగిందని, దీం తో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోందన్నారు. ఆరోగ్యకరమైన పంటలను పండించే మార్గంలో రైతులు ప్రయాణిం చాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం గ్రీటా, వెలుగు సిసి లు , మాస్టర్ ట్రైనర్లు షఫీ వెంకటేష్ట రులు పాల్గొన్నారు.

## కరాటే విజేతలను అభినందించిన ప్రిన్సిపాల్ గురుశ్రీ సైమన్

### - చిత్తూరులో సత్తా చాటిన విద్యార్థులు
### - రెండు విభాగాల్లో 56 మెడల్స్ కైవసం



**రేణిగుంట, మేజర్ న్యూస్**

రేణిగుంట ఇన్ ఫ్యాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ గురుశ్రీ సైమన్ ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ముందస్తు సంక్రాంతి ని ఆహ్వానించారు. అనంతరం విద్యార్థులు వేసిన రంగవల్లికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే ఆదివారం చిత్తూరులో ఇంటర్నేషనల్ గోజు–రై కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా గ్రాండ్ మాస్టర్ సుందర్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ గోజు–రై కరాటే పోటీలలో పాల్గొని 56 మెడల్స్ సొంతం చేసుకున్న విద్యార్థులను ప్రిన్సిపాల్ గురుశ్రీ సైమన్, ప్రధానోపాధ్యాయులు అల్ఫ్రెడ్ కరాటే పోటీలలో 31 మంది విద్యార్థులు పాల్గొని కటాస్, ఫైట్ విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి రెండు విభాగాలు కలుపుకొని 10 గోల్డ్ మెడల్స్,9 సిల్వర్ మెడల్స్,37 బ్రాడ్జ్ మెడల్స్ కైవసం చేసుకుని కాంపిటేషన్ లోనే అత్యధిక మెడల్స్ సాధించిన పాఠశాలగా గుర్తింపు పొందారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్లు దేవరాజులు, ఆనంద్, ముకుంద, కరాటే ఆర్గనైజర్ సౌందర్య మేడం లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అల్ఫ్రెడ్ ప్రేమ్చంద్,సిస్టర్ ట్రెస్సామేరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన జగన్ రెడ్డి

### ప్రజలకిచ్చిన హామీలేమయ్యాయి..?
### - మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



**తిరుపతి, మేజర్న్యూస్ :**

రాష్ట్రానికి ప్రపంచ స్థాయి రాజధానిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించిన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి, ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేయిస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని అధికార పార్టీపై తిరుపతి మాజీ శాసన సభ్యురాలు సుగుణమ్మ విమర్శలు చేశారు. మద్య నిషేధం హామీ ఏమైందని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన వైసీపీ సర్కారుకు ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేడు వైసిపి పాలనపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయారని, ఎంతమంది శాసనసభ్యులను స్థానచలనం చేసిన ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. రాబోయే టిడిపి, జనసేన ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాస్వామ్య రక్షణకు కలిసి పనిచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవడానికి ఎంచుకున్న మార్గం దొంగ ఓట్లేనని, ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీ నాయకులు దొంగ ఓట్లను తొలగించాలని ముమ్మరంగా అధికారులపై ఒత్తిళ్లు తీసుకువస్తున్న తొలగించలేదని ఆరోపించారు. రాష్ట్రంలో అధికార పార్టీ చేస్తున్న దొంగ ఓటర్ల రాజకీయాలను సీఈసీ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కకుండా ప్రజలు ఓట్లు వేస్తారని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్ యాదవ్,బుల్లెట్ రమణ, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, టిడిపి నగర్ అధ్యక్షులు వట్టికుంట చంద్రబాబు, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ పాల్గొన్నారు.

## ఎస్టీయూ మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**

ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గమును రొంపిచెర్లలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల కౌన్సిల్ సమావేశానికి చిత్తూరు జిల్లా ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆర్థిక కార్యదర్శి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టీ యూ మండల అధ్యక్షుడుగా ఓ.నరసింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్. మహమ్మద్ షానవాజ్ బాషా, ఆర్థిక కార్యదర్శిగా పెనుబాక గంగాధరయ్య, గౌరవాధ్యక్షులుగా మునిరత్నం, ఎస్టీయూ జిల్లా కౌన్సిలర్ లుగా ఎమ్. లోకనాథ రెడ్డి, ఆర్. కృష్ణయ్య, పి. రమణా రెడ్డి, పి.రవిశేఖర్ రెడ్డి, డి. యల్లప్ప లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం మండల ఎస్టీయూ అధ్యక్షుడు ఓ.నరసింహా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయులు అందరూ ఐక్యమత్యంతో ముందుకు నడిచి సమస్యలను పరిష్కరించుకుందామని అన్నారు.

## రాష్ట్రంలో యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసిన ముఖ్యమంత్రి జగన్

### మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు




రాష్ట్రంలో యువత భవిష్యత్తును ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అంధకారం లోకి ధరణి మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు.

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**

రాష్ట్రంలో యువత భవిష్యత్తును ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అంధకారం లోకి నెట్టారని మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కారణంగా రాష్ట్రంలో కోట్లమంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా లేదని అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని కూల్చేశాడని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం రైతుకు ఉరి వేసిందని, ఇరిగేషన్ ను బలి చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయ శాఖను మూసేశారు. హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడు. ధాన్యం రైతు దగా పడ్డాడని వివరించారు. పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అన్నదాత ఆక్రందన ఇదని మాట్లాడారు. రాష్ట్రంలో ధాన్యం కొనేవారు లేరు డ్రిప్ సబ్సిడీలు రావు మద్దతు ధరకు మాటే లేదు. అన్నదాతకు బతుకే లేకుండా చేశాడని, ఈ రైతు ద్రోహి జగన్ ను రైతు లోకం క్షమించాలా అని ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ఇతర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

### మంత్రులను కలిసిన విసి శ్రీకాంత్ రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



రాష్ట్ర డిప్యూటీ సిఎం కే.నారాయణ స్వామి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్ కె రోజా లను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం విసీగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డి సోమవారం మంత్రులను వేరువేరుగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రులను ఆయన కోరారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



సూర్య దినపత్రిక కేలండర్ ఆవిష్కరిస్తున్న శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

సూర్య దినపత్రిక నూతన సంవత్సరం మల్టీకలర్ క్యాలెండర్, డైరీని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, వైయస్ సుధీకర్ రెడ్డి, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు సోమవారం ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు కార్మిక వర్గం సూర్య దినపత్రిక అని తెలిపారు, నిరంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలు ప్రచురించాలని వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి విసీ వెంకటయ్య, తొట్టంబేడు రిపోర్టర్ వి ముని శేఖర్, శ్రీకాళహస్తి రూరల్ రిపోర్టర్ ఎస్ రాజా, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బి చంద్ర, టీవీ 5 శ్రీకాళహస్తి ఇంచార్జి హరీష్ రాయల్, ఐ న్యూస్ శ్రీకాళహస్తి ఇంచార్జ్ షేక్ రఫీ, ఆక్స్ఫర్డ్ డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు 64 ఫిర్యాదులు

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**

స్పందనలో వచ్చిన ఫిర్యాదులను మొదట ప్రాధాన్యతగా వాటిని పరిష్కరించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని లా అండ్ ఆర్డర్ ఎస్పీ కులశేఖర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లాండ్ ఆర్డర్ ఎస్పీ కులశేఖర్ నేర విభాగం ఎస్పీ విమల కుమారి, చంద్రగిరి డిఎస్పి యశ్వంతులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. స్పందనకు 64 ఫిర్యాదులు అందాయని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటిపై సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్ల నందు పిర్యాదు చేయవచ్చుని, వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించి వారి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

## హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష

### ఫలితాలను ఇస్తున్న ప్రయారిటీ పీటీ కేసుల విధానం

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**



హత్య కేసులో ఓ ముద్దాయికి తిరుపతి కోర్టు యావ జీవ కఠిన కారాగార శిక్ష విధించింది. వివరాల్లోకెళ్తే..21 2022న తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుమల ఎస్వి మ్యూజియం ఎదురుగా, సీనియర్ సిటిజన్స్ కు టోకన్లు ఇచ్చే పాత షెడ్డు వద్ద, డబ్ల్యూ క్యూ -4 గేటు లోపల నిద్రిస్తున్న శరవనన్ పై తమిళనాడుకు చెందిన బి.భాస్కర్ అనే ముద్దాయి పెద్ద సిమెంటు ఇటుక రాయితో తలపై బలంగా విసిరి, తీవ్రమైన రక్త గాయం చేసి హత్య చేసినట్లు తిరుమల గ్రామ చావిడి వీఆర్ఏ బి.సురేష్ బాబు తిరుమల వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితునిపై ఐపిసి 302 గా హత్య కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ తరలించారు. దీనిపై పోలీసులు కేసు దర్యాప్తు చేసి, కోర్టులో చార్జ్ సీటును దాఖలు చేశారు. కోర్టులో విచారణకు వస్తూ నేడు తుది విచారణ పూర్తి అయ్యి, కేసు పూర్వాపరాలను పరిశీలించి పాత గొడవలను మనసులో పెట్టుకుని నిద్రిస్తున్న శరవనన్ పై తమిళనాడుకు చెందిన బి.భాస్కర్ అనే ముద్దాయి పెద్ద సిమెంటు ఇటుక రాయితో తలపై బలవంతంగా విసిరి తీవ్రమైన రక్త గాయం చేసి హత్య చేసినట్లు నేర నిరూపణ అవడంతో, నేరస్తునికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.1,000/- ల జరిమానా విధిస్తూ తిరుపతి 10వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి టి.రామచంద్రుడు సోమవారం తీర్పును వెలువరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చేసినప్పుడే బాధితులకు పూర్తి న్యాయం చేసిన వారు అవుతామని, అప్పుడే పోలీసు వ్యవస్థ పై ప్రజలకు సదాభిప్రాయం కలుగుతుందని, దీని కొరకు మనమందరం సమిష్టిగా కష్టపడి పని చేసి, తప్పు చేసిన వారికి శిక్షపడేలా చేయాలని, దీని కొరకే ప్రతి శనివారం పోలీసు ఉన్నతాధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో పెండింగ్లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించి, కేసులకు తగినట్లు కార్యచరణ చేసే ఒక ప్రక్రియ నిరంతరం జరుగుతూనే ఉందన్నారు. ఇందులో భాగంగా అహర్నిశలు కృషిచేసిన తిరుమల వన్ టౌన్ సిఐ జగన్మోహన్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోటేశ్వర రెడ్డి, కోర్టు లైసెన్ ఆఫీసర్ ఈశ్వరయ్య, కోర్టు కానిస్టేబుల్ నాగరాజు, తిరుమల వన్ టౌన్ పోలీసులు, కోర్టు మానిటరింగ్ సిస్టం సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి, అన్ని కేసులలో కూడా ఇలానే ముందుకు వెళ్లి బాధితులకు న్యాయం చేస్తూ నేరస్తులకు శిక్ష పడేటట్లు పనిచేయాలని సూచించారు.

## ఘనంగా ప్రారంభించిన అధ్యాపకులకు శిక్షణ

### సాహిత్య శాస్త్రాన్ని అందరికీ సామాన్య భాషలో అందించడమే లక్ష్యం : కొంపెల్ల రామ సూర్యనారాయణ

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



సాహిత్య శాస్త్రాన్ని అందరికీ సామాన్య భాషలో అందించడమే లక్ష్యంగా అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నట్లు విశ్వవిద్యాలయం సాహిత్య విభాగం పూర్వ ఆచార్యులు, రాష్ట్రపతి పురస్కార గ్రహీత కొంపెల్ల రామ సూర్యనారాయణ తెలిపారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సాహిత్య విభాగం ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సమాపన సమారోహ కార్యక్రమం రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియం సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం సాహిత్య విభాగం పూర్వ ఆచార్యులు, రాష్ట్రపతి పురస్కార గ్రహీత కొంపెల్ల రామ సూర్యనారాయణ విచ్చేసి మాట్లాడారు. వారం రోజులపాటు పండిత జగన్నాథులు వారు రచించిన రసగంగాధరం అనే గ్రంథం, మహిమ బట్టు రచించిన వ్యక్తి వివేకం అనే గ్రంథం పైన అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణను ఇచ్చి తద్వారా సాహిత్య శాస్త్రాన్ని అందరికీ సామాన్య భాషలో ఈ గ్రంథంలపై నిగూఢ జ్ఞానాన్ని కార్యశాల ద్వారా వివరించారు. ఇటువంటి కార్యశాలను ఆయోజనం చేయడం వల్ల అధ్యాపకుల్లో విశేషమైనటువంటి కౌశలాలు (స్కిల్స్) డెవలప్ అవ్వడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన వైస్-చాన్సలర్ కి, సాహిత్య విభాగం వారికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీవిఎస్సార్ కృష్ణమూర్తి మాట్లాడుతూ వారం రోజుల పాటు సాహిత్య శాస్త్రంలో ఈ రెండు గ్రంథాల ఔన్నత్యాన్ని తెలియజేస్తూ ఈ పాఠ్యాంశాలను విద్యార్థులకు అదేవిధంగా సమాజానికి కూడా అత్యంత సరళంగా సులభంగా ఏ విధంగా బోధించాలిఅని, ఈ గ్రంథాలలో ఉన్న జ్ఞానాన్ని పై తెలియజేయడం జరిగిందని ఆనందాన్ని వ్యక్తీకరించారు. భవిష్యత్తులో అనేక శాస్త్రాల పైన ఇటువంటి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి తద్వారా అధ్యాపకులకు కొత్త పద్ధతులు నిగూఢమైన విజ్ఞానం తెలియజేస్తామన్నారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు ఇక్కడకి విచ్చేసి ఆ ప్రశిక్షణ కార్యక్రమంలో పాల్గొని, కొత్త కొత్త మెలకువలు తెలుసుకొని, తద్వారా ఉత్తమ బోధన చేయాలని ఆకాంక్షించారు. అనంతరం సాహిత్య సంస్కృతి డీన్ ప్రొ.సి.లలితారాణి మాట్లాడుతూ సాహిత్య సంస్కృతి స్కూల్ ద్వారా ఎంతో చక్కగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకం విభాగానికి గౌరవాస్పదమని తెలియజేశారు. అనంతరం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టి.వి రాఘవాచార్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులందరికీ ఉత్తమ శిక్షణ పద్ధతులు తెలుసుకొని తద్వారా బోధన కౌశలాలను పెంపొందించుకున్నారఅని వివరించారు. అనంతరం విశ్వవిద్యాలయం ప్రోక్టర్ సాహిత్య విభాగం ఆచార్యులు ప్రొ.సత్యనారాయణ ఆచార్య మాట్లాడుతూ ఉత్తమ బోధన పద్ధతులు మరియు చక్కని కౌశలాలు ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగిందని వివరించారు. అనంతరం ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ సాహిత్య విభాగము అధ్యక్షులు ప్రొ.సి.రంగనాథన్ మాట్లాడుతూ సాహిత్య శాస్త్రంలో, సాహిత్య విభాగంలోని అధ్యాపకులకు విశ్వవిద్యాలయ అధ్యాపకులకు ప్రత్యేకించి ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఎంతో మేలు చేకూరిందని, నూతన విద్యా విధానం 2020 లో పేర్కొన్న కొత్త విధానాల్ని ఈ ప్రశిక్షణ కార్యక్రమం ద్వారా అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం సాహిత్య విభాగం ఆచార్యులు, విభిన్న విభాగాల ఆచార్యులు, స్కాలర్స్, విద్యార్థులు పాల్గన్నారు.

## అక్రమ మద్యం కలిగిన వ్యక్తి అరెస్టు

### 17 బాటల్లు వాహనం స్వాధీనం : సెబ్ ఎస్పై సుబ్రహ్మణ్యం



**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**

ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని నుండి 17 మద్యం బాటల్లో, క్వాలిస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పై సుబ్రహ్మణ్యం తెలిపారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ నాగరాజు రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నగర పరిధిలోని ఓల్డ్ ప్రసూతి ఆసుపత్రి సర్కిల్లో వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అటు వచ్చిన కర్ణాటక క్వాలిస్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో 17 అక్రమ మద్యం బాటల్లో లభించడంతో అతనిని విచారించగా ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది అన్నారు. నిందితుడు తిరుపతి రాజీవ్ నగర్ కు చెందిన డి చంటిగా గుర్తించారు. ఇతనపై సెబ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్, సుధాకర్ రాజు, వినోద్, స్వాతి, శోభారాణి ఉన్నారు.